క్లుప్తంగా

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న యూత్ క్లబ్ సభ్యులు

నూతనకల్ : భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భగత్‌సింగ్ యూత్ క్లబ్ సభ్యులు కోరారు. శనివారం మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో భగత్‌సింగ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షుడు గాజుల సురేందర్, రవీందర్, పరమేష్, వెంకన్న, సైదులు, ఉప్పలయ్య, వీరస్వామి, శ్యాం, నాగరాజు, రవి, మనోజ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న సామ నర్సిరెడ్డి

సూర్యాపేట అర్బన్ : గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ– మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సామ నర్సిరెడ్డి శనివారం సూర్యాపేట జిల్లా సీనియర్ అసిస్టెంట్ మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పండుగల సమయంలో ప్రజలంతా ఇళ్లలో ఉంటూ తమ సొంత పనులు చేసుకుంటుంటే మున్సిపల్ కార్మికులు వీధుల్లో చెత్తా, చెదారం శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య పనులు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికులను పట్టించుకోకుండా, జీతాలు ఇవ్వకుండా ఉండడం తగదన్నారు. మల్టీ పర్పస్ విధానం, 51జీఓను రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు సూరారపు లక్ష్మణ్, దేశోజు మధు పాల్గొన్నారు.

ఇళ్ల పనులు ప్రారంభం



వేల్పుచర్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ గోపి

అర్వపల్లి : మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీఓ టి.గోపి ప్రారంభించారు. ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని కో రారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, వజ్జె రవి, ఖమ్మంపాటి జగన్, వెంకన్న, వీరయ్య, రమేష్, అవిలయ్య, యాకస్వామి, శేఖర్, విజయ్, శంకర్, రాంబాబు, మనోజ్, శ్రీధర్, శ్రీను, రాంబాబు, సతీష్, రఘువరణ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్‌పై హర్షం

మునగాల : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీఓ నంబర్ 9ను విడుదల చేయడాన్ని బీసీ సంఘాలు హర్షిస్తున్నాయని బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ తెలిపారు. శనివారం మండలంలోని బరాఖత్‌గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ ఉద్యమనేత ఆర్.కృష్ణయ్య 40 ఏళ్లుగా బీసీ హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు.

కొండా లక్ష్మణ్ జీవితం ఆదర్శనీయం



సూర్యాపేటటౌన్ : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ



సూర్యాపేట : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట అర్బన్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శం అని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హనుమంత రెడ్డి అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ ఎం.కిరణ్, డీఈ సత్యారావు, ఆర్ఓ కళ్యాణి, మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

సూర్యాపేటటౌన్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి ఎస్పీ నరసింహ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆర్ఐ నారాయణ రాజు, ఆర్ఎస్ఐలు అశోక్, సురేష్, రాజశేఖర్, సాయిరాం, సీసీ సందీప్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : తన చివరి శ్వాస వరకు తెలంగాణ కోసం పోరాటం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ పద్మశాలీసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం తెలంగాణ పద్మశాలీ సంఘం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చలమల్ల నర్సింహ, సీనియర్ నాయకుడు పెండెం కృష్ణ, పద్మశాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, కడారి భిక్షం, శ్రీధర్, పొన్నం వెంకన్న, చిలువేరు నరసింహారావు, అటిపాముల శ్రీనివాస్, కనుకుంట్ల శారదా దేవి, మిట్టకోల యుగంధర్, మిరియాల సుధాకర్, బాల్నే క్రాంతి, పున్నా వెంకన్న, చిదిరాల శోభారాణి, పుష్ప, గొడిశాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సూర్యాపేట అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో..

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి, సూపరింటెండెంట్ రామకృష్ణ, సిబ్బంది సంతోష, నవీన్, రాములు, ఉప్పలమ్మ పాల్గొన్నారు.

తిరుమలగిరి : స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను తిరుమలగిరిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, ఎల్లంల యాదగిరి, కందుకూరి ప్రవీణ్, పులిమామిడి సోమయ్య, కిరణ్, వెంకన్న, భిక్షం, రాములు, రాము గౌడ్, రామ్మూర్తి, ఆంజనేయులు, మల్లయ్య, కృష్ణ పాల్గొన్నారు.

నూతనకల్ : కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



తిరుమలగిరి : నివాళులర్పిస్తున్న నాయకులు



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయంలో..

కాంగ్రెస్‌తోనే బీసీలకు సముచిత న్యాయం

సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తోందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా, బంటు చొక్కయ్య గౌడ్, వెలుగు వెంకన్న, మధు, అంజయ్య, ఉపేందర్, జ్యోతి, కరుణాకర్, సోమన్న, కరుణాకర్ రెడ్డి, ధర్మ తదితరులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రేబిస్ వ్యాధిపై అప్రమత్తత అవసరం



ర్యాలీ నిర్వహిస్తున్న వెన్నెల ఆస్పత్రి సిబ్బంది

సూర్యాపేట : ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ ఛాతి వైద్య నిపుణుడు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు. సెప్టెంబర్ 28న వరల్డ్ రేబిస్ డే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో అత్యంత ప్రమాకరమైన వ్యాధి రేబిస్ అన్నారు. వీధి, పెంపుడు కుక్కలకు రేబిస్ నిరోధక వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. కుక్కలు, ఇతర జంతువులు కొరికినా, గీరినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. పిల్లి, కోతి కరిచినా రేబిస్ వ్యాధి రావచ్చని, నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ యాదవ్, బయ్య దయాకర్ యాదవ్, ఆసుపత్రి సిబ్బంది నాగరాజు, రియాజ్, నజీర్, చైతన్య, పవన్, సాయి, మాధురి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం

అర్వపల్లి : క్షయ రహిత సమాజ నిర్మాణమే అందరి లక్ష్యమని మండల వైద్యాధికారి డాక్టర్ బి.నగేష్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో శనివారం క్షయ నిర్ధారణ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మందికి వైద్యపరీక్షలు జరిపారు. క్షయ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ఎల్‌టీ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్ నాగరాణి, ఆశా కార్యకర్తలు సుజాత, అన్నపూర్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి



తుంగతుర్తి : సంగెంలో జీపీ భవన నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్

● ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో రూ.20 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పంచాయతీరాజ్ డీఈ లింగ నాయక్, ఏఈ మహేష్, హౌసింగ్ ఏఈ పూజ శ్రీ, గ్రామ కార్యదర్శి శేఖర్, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏషమల్ల వెంకన్న, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, సుంకరి జనార్దన్, జిల్లా మహిళా కమిటీ జనరల్ సెక్రటరీ బండారు సావిత్రమ్మ, సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను, సంకినేని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.



అర్వపల్లి : కోడూరులో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు

అర్వపల్లి : నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500 ఇళ్లు మంజూరయ్యాయిని ఎమ్మెల్యే మందుల సామేల్ చెప్పారు. శనివారం కోడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటివరకు రూ.1,800 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్ రెడ్డి, జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, దేశగాని పాపయ్యగౌడ్, తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, గుయ్యని బాబు, సంగు వెంకన్న, రషీద్, చెంచల శ్రీనివాస్, మోహనాచారి, నిద్ర సంపత్, రవీందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు సైదులు, జలేందర్, బొర్ర వెంకన్న, మల్లయ్య, గిరి, బ్రహ్మచారి, సోమయ్య, రవీందర్, బైరబోయిన మహారాజు, వెంకన్న, నరేష్, కృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నూతనకల్ : ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు, పాల్వాయి నాగరాజు, గుగులోతు కృష్ణ, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, పచ్చిపాల వెంకన్న, నకిరేకంటి వెంకన్న, సైరెడ్డి సుధీర్‌రెడ్డి, మద్రు ప్రసాద్ రావు, బద్రి, క్రాంతి, మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

చివ్వెంల : త్వరలో జరుగబోయే సర్పంచ్ ఎన్నికలకు దాదాపు రిజర్వేషన్లు ఖరారు అయినట్లు సమాచారం. చివ్వెంల మండలంలో 32 గ్రామ పంచాయతీలకుగాను అధికారులు శనివారం రిజర్వేషన్లు వెల్లడించారు. 1) చివ్వెంల (ఎస్సీ మహిళ), 2) మున్యానాయక్ తండా (ఎస్టీ మహిళ), 3) పాండ్యానాయక్ తండా (జనరల్ మహిళ), 4) పాశ్యానాయక్ తండా (జనరల్), 5) రోళ్లబండ తండా (ఎస్టీ మహిళ), 7) తుల్జారావు (ఎస్టీ జనరల్), 8) మొగ్గయ్యగూడెం (ఎస్టీ జనరల్), 9) గుర్రతండా (ఎస్టీ మహిళ), 10) గాయంవారిగూడెం (ఎస్టీ జనరల్), 11) వల్లభాపురం (ఎస్టీ జనరల్), 12) జి.తిరుమలగిరి (ఎస్టీ మహిళ), 13) మోదిన్‌పురం (ఎస్టీ మహిళ), 14) గుంజలూరు (ఎస్సీ జనరల్), 15) ఉండ్రుగొండ (బీసీ జనరల్), 16) వట్టిఖమ్మంపహాడ్ (బీసీ జనరల్), 17) ఐలాపురం (బీసీ మహిళ), 18) గుంపుల (బీసీ మహిళ),19) బి.చందుపట్ల (బీసీ మహిళ), 20) తిమ్మాపురం (బీసీ మహిళ), 21) ఎంజీ నగర్ తండా (బీసీ మహిళ), 22) జయరాంగుడి తండా(బీసీ జనరల్), 23) జగనాతండా (బీసీ జనరల్), 24) అక్కలదేవిగూడెం (జనరల్), 25) బద్యాతండా (ఎస్టీ జనరల్), 26) భీమ్లాతండా (ఎస్టీ మహిళ), 27) లక్ష్మణ్‌నాయక్ తండా (ఎస్టీ మహిళ), 28) పిల్లల జెగ్గుతండా (ఎస్టీ జనరల్), 29) సేవాలాల్ తండా (ఎస్టీ జనరల్), 30) సూర్యానాయక్ తండా (ఎస్టీ మహిళ), 31) వాల్యతండా (ఎస్టీ మహిళ), 32) పులితండా (ఎస్టీ జనరల్)లుగా దాదాపుగా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.

మండల ఎంపీటీసీల రిజర్వేషన్లు..

మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలకుగానూ రిజర్వేషన్లు.. 1) ఐలాపురం (బీసీ జనరల్), 2) బి.చందుపట్ల (ఎస్టీ మహిళ), 3) చివ్వెంల (ఎస్టీ జనరల్), 4) లక్ష్మణ్‌నాయక్ తండా (జనరల్ మహిళ) ,5) మున్యానాయక్ తండా (బీసీ మహిళ), 6) పాశ్యానాయక్ తండా(జనరల్), 7) తిమ్మాపురం (బీసీ జనరల్), 8) జి.తిరుమలగిరి (ఎస్టీ జనరల్), 9) వల్లాభాపురం (ఎస్టీ జనరల్), 10) వట్టిఖమ్మంపహాడ్ (ఎస్టీ మహిళ)లుగా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. అదేవిధంగా ఎంపీపీ (జనరల్), జెడ్పీటీసీ (జనరల్)లు ఖరారు అయ్యాయి.

లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ల కేటాయింపు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీల వార్డుల వారిగా అఖిలపక్షం నాయకుల సమావేశం నిర్వహించారు. మహిళా రిజర్వేషన్లపై డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేష్‌బాబు, ఎంపీడీఓ లాజరస్, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీఓ భీమ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వార్డుల వారీగా 42శాతం బీసీ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో కేటాయించారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో 256 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ఎంపీడీఓ జానయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజేశ్వర్, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల రిజర్వేషన్ల ఖరారు

అర్వపల్లి: మండలంలో 17 జీపీలకు గాను వార్డు సభ్యుల రిజర్వేషన్లను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పక్షాల సమక్షంలో అధికారులు ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి, సూపరింటెండెంట్ రామకృష్ణ, వివిధ పార్టీల నాయకులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, వజ్జె శ్రీనివాస్, వల్లపు గంగయ్య, పోలెబోయిన కిరణ్ పాల్గొన్నారు.



తిరుమలగిరి: సమావేశంలో పాల్గొన్న అధికారులు



పెన్‌పహాడ్ : లాటరీ తీస్తున్న అధికారులు

మద్దిరాలలో 16 సర్పంచ్ స్థానాలకు..


మద్దిరాల : మండలంలోని 16 గ్రామపంచాయతీలకు 16 సర్పంచ్, 9 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లను ఖారారు చేసినట్లు ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి శనివారం తెలిపారు. సర్పంచ్ రిజర్వేషన్లు మద్దిరాల ఎస్సీ జనరల్, గోరెంట్ల బీసీ మహిళ, చౌళ్లతండా ఎస్టీ మహిళ, రెడ్డిగూడెం బీసీ మహిళ, కుక్కడం బీసీ జనరల్, ముకుందాపురం ఎస్సీ మహిళ, చందుపట్ల ఎస్సీ జనరల్, పోలుమల్ల బీసీ జనరల్, మామిండ్లమడవ జనరల్, తూర్పుతండా ఎస్సీ జనరల్, చిన్ననెమిల బీసీ జనరల్, కుంటపల్లి బీసీ మహిళ, గుమ్మడవెల్లి జనరల్ మహిళ, రామచంద్రపురం జనరల్ మహిళ, జి.కొత్తపల్లి జనరల్, గుట్టకాడి తండా ఎస్టీ జనరల్‌గా రిజర్వేషన్లు కేటాయించారు.

9 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు..

మద్దిరాల బీసీ జనరల్, కుక్కడం బీసీ మహిళ, గుమ్మడవెల్లి బీసీ మహిళ, పోలుమల్ల బీసీ జనరల్, రెడ్డిగూడెం జనరల్, గోరెంట్ల జనరల్ మహిళ, ముకుందాపురం ఎస్సీ మహిళ, మామిండ్లమడవ ఎస్సీ జనరల్, చిన్ననెమిల ఎస్టీ జనరల్‌గా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. మద్దిరా ల ఎంపీపీ రిజర్వేషన్ జనరల్ మహిళ కాగా జెడ్పీటీసీ రిజర్వేషన్ ఎస్సీ జనరల్ అని పేర్కొన్నారు.

ఆత్మకూర్(ఎస్) మండలంలో ఇలా..

ఆత్మకూర్(ఎస్) : మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రిజర్వేషన్లను శనివారం అధికారులు ఖరారు చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యుల రిజర్వేషన్‌లను కేటాయించారు. 30 గ్రామ పంచాయతీలు, 15ఎంపీటీసీలు, 274వార్డులకు 42శాతం బీసీ రిజర్వేషన్‌ను ఆధారం చేసుకుని రాజకీయ అఖిల పక్షాల నేతల సమక్షంలో కేటాయింపులు ఖరారు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్ నాయక్, ఎంపీడీఓ, తహసీల్దార్ ఆధ్వర్యంలో 274 వార్డుల రిజర్వేషన్‌లు నిర్ణయించారు. బీసీ వార్డులు 85, ఎస్సీ 43, ఎస్టీ 82, జనరల్ 64గా కేటాయించి ఇందులో 33శాతం మహిళా రిజర్వేషన్ల కోసం వార్డులను డ్రా పద్ధతుల్లో విభజించారు. మొత్తం 274 వార్డుల్లో 156 పురుషులు కాగా 118మహిళలకు ఖరారు చేశారు. వీటితో పాటు జిల్లా స్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లు కేటాయించారు. 30గ్రామాల సర్పంచ్ కేటాయింపుల్లో ఎస్సీ 5, బీసీలు 10, ఎస్టీలు 9, జనరల్ 6,గా కేటాయించారు. అదే విధంగా 15 ఎంపీటీసీ స్థానాలకు బీసీలు 6, ఎస్సీలు 3, ఎస్టీలు 2, జనరల్ 4గా కేటాయించారు. ఇందులోను 33శాతం మహిళలకు ఖరారు చేశారు. మండల పరిషత్ అధ్యక్షులుగా బీసీ మహిళ, జెడ్పీటీసీ సభ్యులుగా బీసీ మహిళను ఖరారు చేశారు.



రిజర్వేషన్లు ఖరారు చేస్తున్న అధికారులు

లలితా త్రిపుర సుందరీ దేవిగా దుర్గామాత



తిరుమలగిరి : తెలంగాణ చౌరస్తాలో లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దుర్గామాత

మద్దిరాల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో భక్తులు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు శనివారం లలితా త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వరదరాజు కన్నయ్య, భక్తులు నర్సయ్య, యాకయ్య, నరేష్, చిరంజీవి, కాశీం, లింగయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కోడూరులో శనివారం దుర్గాదేవి మండపం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, దేశగాని పాపయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. కొమ్మాలలో మహిళలు దుర్గాదేవికి వడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు.

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మండపం వద్ద భక్తులు 108 నైవేద్యాలను సమర్పించారు.

నాగారం : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని పసునూర్, పస్తాల, ఫణిగిరి, నాగారం, నాగారంబంగ్లా, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, ఈటూరు, డి.కొత్తపల్లి తదితర గ్రామాల్లో కనకదుర్గా మాత విగ్రహాల వద్ద భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అర్వపల్లి : కోడూరులో పూజలు చేస్తున్న భక్తులు



మద్దిరాల : కుక్కడంలో పూజలు..



అర్వపల్లి : కొమ్మాలలో దుర్గాదేవికి వడిబియ్యం..



నాగారం : మాచిరెడ్డిపల్లిలో దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న వైద్యసిబ్బంది

నాగారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బతుకమ్మ సంబరాలను వైద్య సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. రంగు, రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆస్పత్రి ఆవరణలో ఆడిపాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, డాక్టర్ హర్షవర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పీహెచ్ఎన్ఓ అరుణకుమారి, సూపర్‌వైజర్ వినోద, వైద్యసిబ్బంది సుజాత, రాజీవ్, యాదగిరి పాల్గొన్నారు.

నేడు రేబిస్ టీకాల పంపిణీ

కోదాడరూరల్ : ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో ఆదివారం రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుక్కలు, పిల్లుల యజమానులు తమ పెంపుడు జంతువులను తీసుకొచ్చి టీకాలు వేయించుకోవాలని తెలిపారు.

మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం

నాగారం: ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్ అన్నారు. శనివారం వర్ధమానుకోటలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బి.వెంకన్న, తుంగతుర్తి పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి.రవిప్రసాద్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి, తిరుమలగిరి, ఫణిగిరి వెటర్నరీ డాక్టర్లు టి.నవీన్, డాక్టర్ పి.మౌనిక పాల్గొన్నారు.



రైతులకు మందులు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చామంతి